# <u>పత్రికా ప్రకటన</u>

తేది.09.08.2017.

## <u>ఆత్మ హత్య చేసుకోబోయిన వివాహితను పిల్లలతో సహా రక్షించిన గవర్నరుపేట పోలీసులను అభినందించిన పోలీస్ కమీషనర్</u>

కుటుంబ కలహాల నేపథ్యంలో జీవితంపై విరక్తి చెంది పిల్లలతో సహా కాలువలో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిన ఒక వివాహితను పిల్లలతో సహా రక్షించిన హెడ్‌కానిస్టేబుల్ శ్రీ నరసింహరావు మరియు హోంగార్డు శ్రీ ఎం.శ్రీనివాసరెడ్డి రెడ్డిలను నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు అభినందించి రివార్డును అందించారు.

గాంధీనగర్‌కు చెందిన పూర్ణిమ (30) తన భర్త వేధింపులకు గురిచేస్తున్నాడని కుటుంబ కలహాలను పురస్కరించుకుని తీవ్ర మనస్తాపానికి గురై తన 6 సం॥ కుమార్తె మరియు 4 సం॥ కుమారుడితో సహా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుని ది.8.8.17న సాయంత్రం అలంకార్ సెంటర్ సమీపంలో రైవస్ కాలువ వంతెనపైకి వచ్చి, తన కుమారుడిని ఎత్తుకుని కాలువలోకి దూకేందుకు సిద్దపడింది. అదే సమయంలో లెనిన్ సెంటర్ వద్ద విధులు నిర్వహిస్తున్న గవర్నర్‌పేట హెడ్‌కానిస్టేబుల్ శ్రీ పి.నరసింహరావు (హెచ్‌సి-792) మరియు హోంగార్డు శ్రీ ఎం.శ్రీనివాసరెడ్డి (హెజి-922)లు ఎవరో గుర్తు తెలియన మహిళ వంతెనపై నుండి కాలువలోకి దూకేందుకు ప్రయత్నిస్తున్నదన్న సమాచారం తెలుసుకుని వెంటనే వంతెన వద్దకు చేరుకున్నారు. కాలువలో దూకేందుకు సిద్దంగా ఉన్న వివాహిత ప్రయత్నాన్ని నిలువరించి పిల్లలతో సహా కాపాడటం జరిగింది. అనంతరం సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో వివాహితకు మరియు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

సమయస్ఫూర్తితో చాకచక్యంగా వ్యవహరించి పిల్లలతో సహా వివాహితను కాపాడిన పోలీస్ కానిస్టేబుల్ గవర్నర్‌పేట హెడ్‌కానిస్టేబుల్ శ్రీ పి.నరసింహరావు (హెచ్‌సి-792) మరియు హోంగార్డు శ్రీ ఎం.శ్రీనివాసరెడ్డి (హెజి-922)లను నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు అభినందించి, వారికి రివార్డును అందించడం జరిగింది.

కార్యక్రమంలో జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, లా & ఆర్డర్-2 డిసిపి శ్రీ కాంతి రాణాటాటా ఐపిఎస్, గవర్నరుపేట ఇన్‌స్పెక్టర్ శ్రీ పవన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

-- xx --